ప్రజాశక్తి

ఆదివారం 2 జులై 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రావణబాబు, లక్ష్మణరావు



సత్తెనపల్లిలో ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న డిఆర్ఓ, డిఎంహెచ్ఓ, తదితరులు

వైద్యం.. సమాజానికి ఎంతో కీలకం

ఆరోగ్య అవగాహన పెంపొందించుకోవాలి ప్రజాశక్తి ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవంలో వక్తలు

గుంటూరు, సత్తెనపల్లిలో ఉచిత వైద్యశిబిరాలకు విశేష స్పందన

పూర్తి వార్తలు 2, 4, 5 పేజీల్లో

జాడలేని వానలు

సాగని సేద్యం - 27 మండలాల్లో లోటు వర్షపాతం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ఖరీఫ్ సీజన్‌లో మొదటి నెల ముగిసింది. ఇంత వరకు వ్యవసాయ పనులు వేగం పుంజుకోలేదు. నైరుతీ రుతుపవనాలు మందగించడంతో గుంటూరు,పల్నాడు జిల్లాల్లో వర్షాలు ముఖం చాటేశాయి. చాలినంత వర్షాలు లేక రైతులు సేద్యం వైపు వెళ్లేందుకు తటపటాయిస్తున్నారు. గుంటూరు,పల్నాడు జిల్లాల పరిధిలో దాదాపు 20 మండలాల్లో కనీస వర్షపాతం నమోదు కాక రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు.గత నాలుగు రోజులుగా మళ్లీ ఎండలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. 38 నుంచి 40

డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. గత వారం రోజులుగా వర్షం జాడలేదు. గుంటూరు జిల్లాలో జూన్ నెల మొత్తం 97.1 మిల్లీ మీటర్లవర్షం కురవాల్సి ఉండగా ఇప్పటివరకు 105.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జిల్లా మొత్తం మీద సగటున సాధారణంగా స్వల్పంగా అధికంగా కురిసినా 18 ▶ 2లో

విద్యుత్ భారాలను రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్, తాడేపల్లి రూరల్



నిడమర్రులో కొవ్వొత్తులతో నిరసన

విద్యుత్ భారాల రద్దు కోసం మంగళగిరి మండలం నిడమర్రు చెరువు కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో, తాడేపల్లి మండలం కుంచనపల్లి విద్యుత్ ఉపకేంద్రం వద్ద శనివారం నిరసన చేపట్టారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఎం.భాగ్యరాజు, సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలను బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్‌రెడ్డి ▶ 2లో



పల్నాడు జిల్లా కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

10 11 తేదీల్లో అంగన్వాడీల 36 గంటల ధర్నా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా


ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్, పిఎఫ్, ▶ 2లో

భూమి ఆధారాలు ఇవ్వండి

- రాజధాని అసైన్డ్ రైతులకు సిఆర్‌డిఎ నోటీసులు
- ఆందోళనలో అసైన్డ్ రైతులు - కౌలు ఎగ్గొట్టడానికని విమర్శలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ రైతులకు సిఆర్‌డిఎ అధికారులు నోటీసులు పంపుతున్నారు. రాజధాని నిర్మాణానికి ఇచ్చిన అసైన్డ్ భూములకు సంబంధించిన ఒరిజినల్ డి ఫారం పట్టా, సదరు భూమి మీకు ఎలా సంక్రమించిందో తెలిపే ఒరిజినల్ దస్తావేజు, ఇతర పత్రాలను నోటీసు అందుకున్న వారం



నోటీసు

రోజుల్లోగా అందజేయాలని నోటీసులో పేర్కొన్నారు. సిఐడి విచారణ పేరుతో రెండేళ్లుగా కౌలు చెల్లించకుండా తాత్సారం చేసిన ప్రభుత్వం తాజాగా పత్రాలు చూపాలంటూ నోటీసులు ఇవ్వడంపై దళితులు, ఇతర పేద వర్గాలకు చెందిన అసైన్డ్ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం అరెకరం, 30 సెంట్లు ▶ 2లో



క్యాన్సర్ వైద్య నిపుణులతో సమీక్షిస్తున్న ఎం. టి. కృష్ణబాబు

కేన్సర్ విభాగంలో ఖాళీలను భర్తీ చేయండి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. టి. కృష్ణబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నాట్కో కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేసేం దుకు ప్రణాళికలను సిద్ధం చేయాలనీ సంబంధిత అధికారు లకు వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. టి. కృష్ణబాబు ఆదేశించారు. జిజిహెచ్ నాట్కో కేంద్రంలో శనివారం క్యాన్సర్ వైద్య నిపుణుల తో ఆయన సమీక్ష చేశారు. నాట్కో లో ఎసి నిర్వహణ కోసం బడ్జెట్ ప్రతిపాద˘నలు పంపించాలని ఆయన సూచించారు. సర్జికల్ ఆంకాలజీ విభాగంలో మూడు పోస్టులు ఉంటే ఇద్దరినీ మాత్రమే నియమించారు. మరొకరిని నియమించేందుకు జనరల్ సర్జరీ లో పని చేస్తున్న డాక్టర్ అయ్యప్ప ను నియమించేందుకు ప్రతిపదనలు పంపించాలని ఆయన కోరారు. ఖాళీగా ఉన్న రెండు రేడిషియాన్ ఫీజిస్టు పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలనీ ఆయన ఆదేశించారు. ఆరోగ్య శ్రీ లో 40 శాతం బడ్జెట్ ను క్యాన్సర్ ఆసుపత్రి కి డైవర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆల్ట్రా సౌండ్ పరికరాన్ని ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిజిహెచ్ లో రెండో సిటీ స్కాన్ కోసం ప్రతిపాదనలు పంపించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో ఏపీ యం ఎస్ ఐ డి సి యం డి మురళీధర్ రెడ్డి, ఆరోగ్య శ్రీ సి ఈ ఓ హరేంధిర ప్రసాద్, డి యం ఈ డాక్టర్ నరసింహం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాజ్యోతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్ కుమార్, క్యాన్సర్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ దుర్గ ప్రసాద్, డాక్టర్ శివరామకష్ణ, నాట్కో వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివ రావు, కో ఆర్డినేటర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో అంగన్వాడీల 36 గంటల ధర్నా

మొదటిపేజీ తరువాయి

ఇఎస్ఐ, గ్రాట్యుటీ సాధన కోసం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) 10, 11 తేదీల్లో 36 గంటల (పగలు రాత్రి) పాటు కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాలో అంగన్వాడీలంతా పాల్గొనాలని యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి, మెటిల్డాదేవి పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం, సదుపాయాల కల్పనపై జిల్లా కేంద్రంలోని పీడీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని శనివారం ఇచ్చారు. అనంతరం ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి, మెటిల్డాదేవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కొన్ని దశాబ్ధాలుగా సేవలందిస్తున్న అంగన్వాడీలకు నేటికీ ఉద్యోగ భద్రత లేదన్నారు. అనేక పోరాటాల ఫలితంగా 2018లో అంగన్వాడీ వర్కర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1250 జీతాలు పెంచుతామనే ప్రకటన ఇంకా వాస్తవరూపం దాల్చలే దన్నారు. 2017 నుండి టీఏ బిల్లులు ఇవ్వడం లేదన్నారు. అంగన్వాడీలను ఫుడ్ కమిషనర్, తహశీల్దార్, ఎంపిడిఒ, రాజకీయ నాయకులు అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకాశం జిల్లా టంగుటూరు ప్రాజెక్టులోని హనుమాయమ్మను రాజకీయ కక్షలతో దారుణ హత్యకు గురైనట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో నిర్వహించే పోరాటాల్లో అంగన్వాడీలంతా కలిసి రావాలని యూనియన్ జిల్లా కోశాధికారి ఎ.ప్రసన్న, కోరారు.

మంగళగిరి : గుంటూరు కలెక్టరేట్ వద్ద 10, 11 తేదీల్లో జరిగే ధర్నాకు అంగన్వాడీలు అధిక సంఖ్యలో తరలిరావాలని యూనియన్ మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు వి.దుర్గారావు పిలుపునిచ్చారు. మంగళగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ సమీపంలో అంగన్వాడీలకు కరపత్రా లు పంపిణీ చేశారు. పోలవరం నిర్వాసితుల సహాయనిధికి మంగళగిరి ప్రాజెక్టు పరిధిలో వసూలు చేసిన రూ.1760ను నాయకులు అందజేశారు. కార్యక్రమం లో సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ :ధర్నాను జయప్రదం కోసం బెల్లంకొండలో అంగన్వాడీలు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. జి.మల్లీశ్వరి మాట్లాడారు. సిహెచ్ పుల్లారావు, శోభ, సుజాత, మల్లేశ్వరి, నాగేంద్రం, పార్వతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్య అవగాహన పెంపొందించుకోవాలి

- **ప్రజాశక్తి ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవంలో వక్తలు - ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన**

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టర్స్‌డేను పురస్కరించుకొని ప్రజాశక్తి ఆధ్వర్యంలో గుంటూరు, బ్రాడీపేట 4/19లోని ది సెంట్రల్ పబ్లిక్ స్కూలు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులతో కలిసి వైద్యశిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్స్‌డే సందర్భంగా ప్రజాశక్తి రూపొందించిన ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు. ప్రజాశక్తి జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రావణబాబు మాట్లాడుతూ వైద్యునిగా, బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసి, వైద్య రంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జయంతిని డాక్టర్స్‌డేగా నిర్వహించుకుంటు న్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నిరంతరం వార్తారచన ద్వారా వెలుగులోకి తెస్తున్న ప్రజాశక్తి పత్రిక, సామాజిక బాధ్యతగా ఇటువంటి వైద్య శిబిరాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. మన జీవన సరళిలో మార్పులు చేసుకుంటే చాలా వరకూ అనారోగ్య సమస్యలు దూరంగా ఉంటాయని, ప్రతి రోజూ నడక, పరిమితమైన, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వైద్యం ప్రైవేటీకరణ అయిన నేపథ్యంలో రోగులకు వైద్యంపై నమ్మకం తగ్గుతోందని, కావున వైద్యులు సేవా దృక్పథాన్ని అలర్చుకోవాలని సూచించారు. అన్ని రకాల రోగాలకు ప్రభుత్వ రంగంలో ఒక క్రమపద్ధతిలో వైద్యం అందిస్తున్నామని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వైద్యులు ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యం అందించి, లక్షల మందిని కాపాడారని కొనియాడారు. గుంటూరుతోపాటు చుట్టుపక్కల పలు జిల్లాలకు జిజిహెచ్ వైద్యంలో అండగా ఉంటుందని, చివరి దశలో ఉన్న వారిని సైతం బతికిస్తున్న ఘనత వైద్యులకు దక్కుతుందన్నారు. వైద్యుల సేవలను గుర్తించి, ప్రజాశక్తి చేస్తున్న అభినంద నీయమన్నారు. ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ మాట్లాడుతూ డాక్టర్స్ డే నిర్వహించుకోవటం అంటే.. వైద్యులు వైద్య సేవలకు మరొకసారి పునరంకితం అయ్యే రోజని అన్నారు. క్లిష్ట సమయాల్లో ఉన్న రోగుల విషయంలో చికిత్స అనంతరం వైద్యులపై నిందలు, కొన్నిసార్లు భౌతిక దాడులు జరగటం బాధాకరమన్నారు. ప్రజలు ఆరోగ్య అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోగాన్ని ముందుగానే గుర్తించి, వైద్యులను సంప్రదిస్తే ప్రారంభంలోనే నివారించొచ్చన్నారు. ఈ క్రమంలోనే ప్రజాశక్తి సంస్థ సామాజిక బాధ్యతగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం డాక్టర్స్‌డే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండా లన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటే గుండె తదితర ఖరీదైన వైద్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు ఉచితంగా అందించవచ్చన్నారు. ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రామన్ మాట్లాడుతూ ప్రజాశక్తి సామాజిక బాధ్యతగా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి హాజరైన వైద్యులను అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి నళినీకాంత్, స్థానిక శాఖ కార్యదర్శి ఎ.కల్యాణి, ప్రజాశక్తి సిటీ ఇన్‌ఛార్జి కె.సుధీర్, సిబ్బంది మూర్తి, ఖాజా, ప్రశాంత్, తేజ, శ్రీహరి, హరి, బుజ్జిరాణి పాల్గొన్నారు.

నిపుణులతో వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు

వైద్య శిబిరంలో నగరంలోని పలు ప్రముఖ ఆసుపత్రులకు చెందిన వైద్య నిపుణులు హాజరై ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రెయిన్‌బో డయాగ్నస్టిక్స్ వారు షుగర్ పరీక్షలు చేశారు. రమేష్ హాస్పిటల్ నుండి డాక్టర్ సందీప్, లలిత హాస్పిటల్ నుండి డాక్టర్ సిఎస్.రావు గుండె వ్యాధి పరీక్షలు చేశారు.

జనరల్ మెడిసిన్ విభాగంలో డాక్టర్ సేవా కుమార్, డాక్టర్ తేజ, గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో డాక్టర్ వై. షేక్, చర్మవ్యాధుల డాక్టర్ బొంత శ్వేత, భవితా నేత్రాలయం కంటి వైద్యులు డాక్టర్ భవిత, చిన్నపిల్లల విభాగంలో డాక్టర్ సాయిప్రసాద్, డెంటల్ సిబార్ హాస్పిటల్ నుంచి డాక్టర్ పావని వారి బృందం, చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ కుడారి ప్రదీప్‌కుమార్, బ్లూమ్స్ హాస్పిటల్ నుండి గైనకాలజిస్ట్ డాక్టర్ సుష్మ పాల్గొని వైద్య సేవలు అందించారు. గుంటూరు డ్రగ్ అసో సియేషన్ వారిచే ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వైద్యం.. సమాజానికి ఎంతో కీలకం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి

అన్ని వృత్తులలోనూ వైద్య వత్తి ఎంతో కీలకమైనదని, బాధ్యతతో కూడుకుందని పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని పట్టణంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజాశక్తి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్స్ డే ప్రారంభ సభకు ప్రజాశక్తి మేనేజర్ జి.శివరామ కృష్ణయ్య అధ్యక్షత వహించారు. డిఆర్వో మాట్లాడుతూ నేటి అధునాతన సమాజంలో వస్తున్న జబ్బులు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని, వైద్యుల పాత్ర ఇప్పుడెంతో కీలకమని అన్నారు. ప్రజాశక్తి సేవ దృక్పథంతో శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.శోభారాణి మాట్లాడుతూ బాధపడుతున్న రోగికి నమ్మకాన్ని కల్గించాల్సిన భాధ్యత వైద్యులపై వుంది అన్నారు. వైద్య రంగంలో డాక్టర్స్‌కు ఛాలెంజ్ గా మారుతున్న జబ్బులను వైద్యులు తమ ప్రాణాలను ఫణంగా పట్టి రోగులకు వైద్య సేవలు అందించటం అభినందనీయం అన్నారు. కరోనా సమయంలో వైద్యుల సేవలు ఏనలేనివని చెప్పారు. అనంతరం జిల్లా వైద్యాధికారి శోభారాణి, డిఆర్ఒ వినాయకం, డాక్టర్లు గోపినాయక్, షకీలా, శ్రీధర్, రాజ మోహన్‌రెడ్డి, రామకృష్ణ, వై.అనిత , వై.నరసింహారావు, హైదర్‌లను సత్కరించారు. తొలుత డాక్టర్ బిసి రాయ్, ప్రజాశక్తి సాహితీ సంస్థ మాజీ చైర్మన్ కొరటాల సత్యనారాయణల చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్స్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

ఇదిలా ఉండగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా ఈ శిబిరాన్ని విశ్రాంత ఉమ్మడి గుంటూరు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.గోపినాయక్ ప్రారంభించారు. షుగర్, బీపీ పరీక్షలు, ఎముకలు, కీళ్లు, నరాలు, దంత వైద్యం, జనరల్ వైద్యం, స్త్రీల సంబంధిత వ్యాధులు, గుండె పరీక్షలు, చిన్నపిల్లల వైద్యం, ప్రసూతి తదితర విభాగాలుగా ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయా విభాగాలను డిఎంహెచ్ఒ, డిఆర్ఒ పరిశీలించారు. కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు, సభ్యులు గద్దె చలమయ్య, పిన్నమనేని పాములయ్య, ప్రజాశక్తి జిల్లా ఇన్‌ఛార్జి చుక్క శంకర్రావు, పల్నాడు డివిజన్ ఇన్‌ఛార్జి, ఎన్‌కృష్ణ, నరసరావుపేట డివిజన్ ఇన్‌ఛార్జి ప్రేమ్‌కుమార్, విలేకరులు విలేకరులు అడపాల నాగేశ్వరరావు, మునగా వెంకటేశ్వరరావు, అంకాళ్ల నాగరాజు, దర్శి శేషారావు, బుజ్జిబాబు, అనిల్, సీతా రామయ్య, ప్రజా సంఘాల నాయకులు అనుముల వీరబ్రహ్మం, పెండ్యాల మహేష్, జడ రాజకుమార్, మామిడి జగన్నాధరావు, గద్దె ఉమాశ్రీ, ధరణికోట విమల, గుంటూరు మల్లేశ్వరి పాల్గొన్నారు.

జాడలేని వానలు

(మొదటిపేజీ తరువాయి)

మండలాలకు గాను 11 మండలాల్లోనే సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదు అయింది. మేడికొండూరు, తెనాలితో పాటు మరో ఏడు మండలాల్లో అవసరం మేరకు వర్షం కురిసింది. మిగతా మండలాల్లో చాలినంత వర్షం కురవలేదు. పొన్నూరు, వట్టిచెరకూరు, పెదకాకాని, తాడికొండ, తాడేపల్లి, తుళ్లూరు, మంగళగిరిలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయింది. పల్నాడుజిల్లాలో జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. పల్నాడు జిల్లాలో మొత్తం 28 మండలాలకు 20 మండలాల్లో కనీసవర్షపాతం నమోదు కాలేదు. సత్తెనపల్లి, యడ్లపాడు, చిలకలూరిపేట, నాదెండ్ల, ముప్పాళ్ల, మాచవరం, అమరావతి, నకరికల్లు మండలాల్లో వర్షం ఆశాజనకంగా ఉంది. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, గురజాల, బెల్లంకొండ, అచ్చంపేట, ఈపూరు,రొంపిచర్ల తదితర మండలాల్లో 50 శాతం లోటు వర్షపాతం నమోదు అయింది. మాచర్లలో అత్యల్పంగా 10.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. గుంటూరు జిల్లాలో 76 వేల ఎకరాలకు గాను కేవలం 300 ఎకరాల్లోనే ఇప్పటి వరకు పత్తివిత్తనాలు నాటారు. పల్నాడు జిల్లాలో 3.04 లక్షల ఎకరాలకు గాను 13 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటారు. వరిసాగు ఇంకా ప్రారంభం కాలేదు. కొన్ని గ్రామాల్లో బోర్లు కింద వరిసాగు నారుమళ్లు పోస్తు

న్నారు. డెల్టా కాల్వలకు నీరు రావడంలేదు.అరకొర నీటి విడుదలతో రైతులుఇంకా వరినారుమళ్ల వైపు దృష్టిపెట్టలేదు. నాగార్జునసాగర్ నుంచి 7755 క్యూసెక్కులు నీరు దిదుగవకు విడుదల చేస్తుండగా పులిచింతల నుంచి 6200 క్యూసెక్కులనీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజినుంచి పశ్చిమ డెల్టాకు కేవలం 100 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తున్నారు. అయితే కృష్ణా జిల్లాలోని తూర్పు డెల్టాకు 4667 క్యూసెక్కుల విడుదల చేస్తుండగా పశ్చిమ డెల్టాకు మాత్రం ఇంకా అరకొరగానేనీటి విడుదల కొనసాగుతోంది.

భూమి ఆధారాలు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

చొప్పున అసైన్డ్ భూములను పంపిణీ చేసింది. అసైన్డ్ రైతులు అత్యధికులు పూరిపాకల్లో నివాసం ఉండేవారు. దీంతో పత్రాలను భద్ర పరచడం ఇబ్బంది కరంగా ఉండేది. అగ్నిప్రమాదాలు, తుపానులు వంటివి సంభవించిన సందర్భంలో అవి కాలిపోవడం, పాడయి పోవడం జరిగిందని పేదలు చెబుతున్నారు. గత ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి లాండ్ పూలింగ్ (భూ సమీకరణ) సందర్భంలో అసైన్డ్ భూముల విషయంలో ఎంజాయ్ మెంట్ సర్వే చేయించింది. రెవెన్యూ, పంచాయతీ, సిఆర్‌డిఎ అధికారులు కొందరు స్థానికులను వెంట బెట్టుకొని నేరుగా అసైన్డ్ భూముల వద్దకు వెళ్లి సర్వే చేసి భూమి వివరాలను నమోదు చేశారు. సదరు వివరాల ఆధారంగా అసైన్డ్ రైతులు భూములను లాండ్ పూలింగ్‌లోని 9.14 అగ్రిమెంట్ ద్వారా రాజధాని నిర్మాణానికి సిఆర్‌డిఎకు స్వాధీనం చేశారు. దీంతో ప్రభుత్వం పట్టా భూములతో పాటు అసైన్డ్ భూములకూ కౌలు చెల్లించింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా రెండేళ్లు కౌలు చెల్లించింది. అయితే తాజాగా పత్రాలు సమర్పించాలని నోటీసులు పంపడం చర్చనీయాంశమైంది. రాజధాని 29 గ్రామాల్లో మూడు వేల మంది అసైన్డ్ రైతులకు చెందిన సుమారు 4,500 ఎకరాల భూములకు సంబంధించిన కౌలు చెల్లింపులో కోత పెట్టాలనే దుర్బుద్ధితోనే ప్రభుత్వం కొత్త నాటకానికి తెర తీసిందని అసైన్డ్ రైతులు మండిపడుతున్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రకారం అసైన్డ్ సాగుదారులను గుర్తించి గత ప్రభుత్వం ఐదేళ్లు, వైసిపి ప్రభుత్వం రెండేళ్లు కౌలు చెల్లించిన తరువాత ఇప్పుడు పత్రాలు ఏమిటని నిలదీస్తున్నారు. విచారణ పేరుతో జాప్యం చేయడంతో పాటు తాజాగా పత్రాలు సమర్పించాలని నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహానికి గురవుతున్నారు. కౌలు ఎగగొట్టడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్రని తుళ్లూరుకు చెందిన అసైన్డ్ రైతులు మేరిగ నాగేశ్వరరావు, జొన్నకూటి ఏడుకొండలు విమర్శించారు.

విద్యుత్ భారాలను రద్దు చేయాలి

మాత్రం అమలు చేస్తోందని మండిపడ్డారు.మే నెల బిల్లులో ఉపయోగించిన విద్యుత్‌కు బిల్లు మాత్రమే కాకుండా మరో ఆరు రకాల అదనపు ఛార్జీలను వేశారని, పదేళ్ల కిందట ఉపయోగించుకున్న విద్యుత్ పై ఇప్పుడు ఇంధన సర్దుబాటు చార్జీలు చెల్లించాలంటున్నారని మండిపడ్డారు. ఇవి సరిపోనట్టు కార్పొరేట్ శక్తులతో కొమ్మక్కై ఆదాని స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం కుదుర్చుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రీపెయిడ్ మీటర్లకు డబ్బులను రానున్న పదేళ్లపాటు 120 నెలలు వినియోగదారుల నుండి వసూలు చేసేందుకు ప్రభుత్వం పథకాన్ని సిద్ధం చేసిందని, ఇవేగాక ప్రతినెలా విద్యుత్ ఛార్జీలు సవరించాలనే కేంద్ర ప్రభుత్వ విధాన అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందని మండిపడ్డారు. ప్రైవేటు విద్యుత్ సంస్థలతో చేసుకున్న అడ్డగోలు ఒప్పందాలను రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రక్రియను మొదలుపెట్టారని, వీటివల్ల రైతులు నష్టపోతారని చెప్పారు. నాయకులు కె.ప్రకాశరావు, కె.శీను, సాంబయ్య, ఎ.రంగారావు, పి.కృష్ణ, జి.శ్రీనివాసరావు, ఎ.సుబ్బారావు, బి.మోహనరావు, కె.హరీష్, ఎ.అర్జునరావు, టి.అభి, జి.ప్రవీణ్, ఎన్.నవీన్, ఎం.వంశీ, బి.రమేష్, ఎం.దిలీప్ పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పిడుగురాళ్ల మండలం గుత్తికొండ మాలపల్లికి చెందిన దార్ల నరసింహారావు(28) ను సజీవ దహనం చేసిన నిందితునిపై పోలీస్ అధికారులు తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాట సమితి అండగా ఉంటుందని తెలిపారు.

కొప్పర్రులో జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

మండలంలోని కొప్పర్రులో పేకాట స్థావరంపై శనివారం పెదనందిపాడు ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తన సిబ్బందితో దాడి చేసి 8 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న రూ.40,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మందిని బాపట్ల కోర్టుకు తరలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మట్టి ఖర్చుల కోసం రూ.5,000 అందజేత

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని న్యూ చిట్యాల ఆర్అండ్ఆర్ సెంటర్ గ్రామంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయ కుడు ఇస్లావత్ హనుమా నాయక్ భార్య రమణి బాయ్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శించారు. తన ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. మట్టి ఖర్చుల నిమిత్తం శ్రీధర్ పంపిన రూ.5,000ను పెదకూరపాడు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎన్. హనుమంతరావు నాయక్, బెల్లంకొండ మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి బాయ్ అందజేశారు.

బాలికకు న్యాయం చేయండి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మాచర్లలో 7 నెలల క్రితం దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసి అబా ర్షన్ చేయించిన కీచక ఉపాధ్యాయుడు యద్దనపూడి శ్రీనివాస రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని ఎన్జీవో హోంలో శని వారం రౌండ్ టేబుల్ సమావేశం జరి గింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన అబ్రహం లింకన్ మాట్లాడుతూ గత 7 నెలలకు పైగా మైనర్ బాలికకు న్యాయం చేయాలని పోలీసు, రెవెన్యూ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారు లకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా న్యాయం జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అతనికే అండగా ఉంటూ దళిత మహిళ కుటుంబానికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు ప్రజా సంఘాల నాయ కులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తమ సంఘీభావం ప్రకటించారు.

దళిత మైనర్ బాలిక న్యాయ పోరాట కమిటీ కన్వీ నర్గా పి.అబ్రహం లింకన్ను ఎన్నుకున్నారు. కీచక ఉపాధ్యాయుడు యద్దనపూడి శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ, భ్రూణహత్యా నేరం కేసులు నమోదు చేసి కఠి నంగా శిక్షించాలని, ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.రామకృష్ణ, కె.కృష్ణ, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గేదెలు గడ్డి మేసిన వివాదంలో కేసు

ప్రజాశక్తి-నకరికల్లు

పొలంలో గేదెలు గడ్డిమేశాయని ఒక వ్యక్తిపై మరో వ్యక్తి దాడి చేసిన సంఘటన తురకపాలెంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం తురకపాలెం గ్రామానికి చెందిన నాగోతు గోవ సౌరయ, మల్లవరపు దాసమయ్య పొలాలు పక్కపక్కనే ఉన్నాయి. దీంతో, దాసమయ్య గేదెలు, సౌరయ్య పొలంలో గడ్డి మేశాయి. ఇందుకు ఆగ్రహించిన సౌరయ్య దుర్భాషలాడడంతో దాస మయ్య దాడి చేశాడు. సౌరయ్య కాళ్ళ మీద కొట్టడంతో ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వైఎస్సార్ విగ్రహం ధ్వంసానికి యత్నం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



లక్కరాజుగార్లపాడులో చేతివేళ్లను ధ్వంసం చేసిన వైఎస్సార్ విగ్రహం

సత్తెనపల్లి మండలం లక్క రాజు గార్లపాడులో ఎస్సీ కాల నీలో గుర్తుతెలియని వ్యక్తులు వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహం ధ్వం సానికి యత్నానికి పాల్ప డ్డారు. రాజశేఖర్రెడ్డి విగ్రహం చేయి బొటనవేలు విర గొట్టారు. విగ్రహం ధ్వంసం యత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్సీ కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇల్లు కూల్చివేత పై పలువురిపై కేసు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఎస్సీ కాలనీలో ఇల్లు కూల్చివేత పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురిపై మేడికొండూరు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు .. గ్రామంలోని సర్వే నెంబర్ 193 లో వాగు పోరంబోకు రెండు సెంట్ల స్థలం తన పూర్వీకుల ద్వారా మందా కనికరం అనే మహిళకు వచ్చింది. అయితే, ఇదే స్థలము తమకు చెందిందని దేవరకొండ సరోజిని అనడంతో, రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో కొంతకాలం క్రితం కనికరం మేడికొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత పోలీసులు ఇరు వర్గాల వారితో మాట్లాడి నచ్చజెప్పి పంపారు. కొన్నిరోజుల క్రితం కనికరం అదే స్థలములో ఇంటి నిర్మాణ పనులు చేపట్టింది. నిర్మాణంలో ఉన్న ఇంటిని శనివారం ఉదయం జెసిబిని తీసుకువచ్చి సరోజిని, మరికొందరు కూల్చివేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి జెసిబిని పోలీస్ స్టేషన్కు తరలించారు. బాధితులు ఫిర్యాదు మేరకు సరోజినీ, బాబురావు, బాలస్వామి, బొజ్జ ప్రేమయ్య, కనికరం ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కాసు పరామర్శ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఇటీవల బ్రాహ్మణపల్లిలో టిడిపి బస్సు యాత్రలో ప్రమాదవశాత్తు మృతి చెందిన యాగంటి కోటేశ్వరరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి శనివారం పరామర్శించారు. కోటేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే, పిడుగురాళ్ల పట్టణంలో రూ.20 లక్షల విలువ గల స్థలాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.

'వాగ్దేవి'లో సిఎ కోర్సుపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక పల్నాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ వందనపు సత్యదేవ్ ఆధ్వర్యంలో కామర్స్ విద్యార్థులకు సిఎ కోర్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో సిఎల ప్రాధాన్యత, జిఎస్టిపై అవగాహన కల్పించారు. బీకామ్ విద్యార్థులకు అకౌంట్స్ విభాగంలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు.

నేడు రొంపిచర్లలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్లలో ఆదివారం పెదకాకాని శంకరకంటి హాస్పిటల్, గుంటూరు రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ సభ్యులు పడాల జగన్మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే వైద్య శిబిరానికి వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డులు తీసుకు రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైసిపి శవ రాజకీయాలు చేస్తోంది: యరపతినేని

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గం లో వైసీపీ శవరాజకీయాలు చేస్తుందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం బ్రాహ్మణపల్లిలోని ఇటీవల టిడిపి నిర్వహించిన బస్సు యాత్ర కార్యక్రమంలో ప్రమాదవశాత్తు సాంబారు పాత్రలో పడి చనిపోయిన కోటేశ్వర రావు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. యరపతినేని మాట్లా డుతూ తన తండ్రి మరణాన్ని కూడా రాజకీయం చేయొద్దని కోటేశ్వర కుమారుడు వెంకటేష్ చెప్పారని, వైసీపీ కార్యకర్తలమైన తాము ప్రమాదంలో ఉంటే తాను అండగా నిలిచి వైద్య చికిత్స చేయించానని చెప్పాడని అన్నారు.



'సేవ్ మణిపూర్' శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి చుక్కా చంద్రపాల్ ఆధ్వర్యంలో సేవ్ మణిపూర్,ప్రే ఫర్ మణిపూర్, 1కె వాక్ ఫర్ పీస్ (శాంతి ర్యాలీ) అంటూ చేశారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నుండి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని మదర్ థెరిస్సా విగ్రహం నుంచి అంబే ద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ర్యాలీలో రాజ కీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు. మణిపూర్లో జరుగుతున్న హింసకాండ ఆగాలని, అక్కడ శాంతి, రక్షణ నెలకొల్పాలని, నిరాశ్రయులకు చేయూత నివ్వాలని, ప్రధానమంత్రి మోడీ నోరు విప్పి అక్కడ సంక్షేమం జరిగేలా చూడాలని కోరుతూ మదర్ థెరిస్సా, అంబేద్కర్ విగ్రహాల వద్ద మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్, వైసీపీ నుండి పెండం బాబు రావు, సిపిఎం విమల, సిపిఐ వేణు, మాల మహానాడు అధ్యక్షుడు ఆశీర్వాదం, జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, పాస్టర్ స్వరూప్ కుమార్, పాస్టర్ సుధీర్, ఆండ్రెస్,పాస్టర్ సత్యానందం, పీసీసీ కార్యదర్శి వేదాద్రి, ఆర్కే మూర్తి, ,కన్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
ఆదివారం
2 జులై 2023



గుంటూరు జిల్లా వైద్యాధికారి శ్రావణబాబును సత్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, బి తులసీదాస్



డాక్టర్ సాయిప్రసాద్



డాక్టర్ సుష్మ



డాక్టర్ భవితదేవి



అదినారాయణ



సత్కారం పొందుతున్న పల్నాడు జిల్లా వైద్యాధికారి శోభారాణి



డాక్టర్ గోపినాయక్



డాక్టర్ పి.షకీల



డాక్టర్ యనమాల అనిత



డాక్టర్ హైదర్



డాక్టర్ యర్రా బాలనరసింహారావు



డాక్టర్ ఎస్.రాజ మోహన్‌రెడ్డి



సత్కారం పొందుతున్న సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రాము



డాక్టర్ బొంత స్వేత



డాక్టర్ మధుపావన



డాక్టర్ నస్రిన్



డాక్టర్ కుడారి ప్రదీప్‌కుమార్



డాక్టర్ తేజ



డాక్టర్ సందీప్



ప్రవీణ్, ప్రవీణ్ రెయిన్‌బో ఎండి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ ఎం.గోపినాయక్



వైద్యసేవలు పొందేందుకు క్యూలో నిల్చున్న జనం



డాక్టర్ సిహెచ్ రామకృష్ణ

డాక్టర్స్‌డేను పురస్కరించుకొని ప్రజాశక్తి ఆధ్వర్యంలో గుంటూరు, బ్రాడీపేట 4/19లోని ది సెంట్రల్ పబ్లిక్ స్కూలు ప్రాంగణంలో, పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణం పాతబస్టాండ్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజాశక్తి, విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించగా స్థానికులు భారీగా తరలివచ్చి వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల వైద్యాధికారులు డాక్టర్ శ్రావణబాబు, డాక్టర్ శోభారాణితోపాటు పలువురు వైద్యులకు సన్మానం చేశారు. వైద్యుల సేవలను కొనియాడడంతోపాటు కరోనా కాలంలో వారు ప్రాణాలకు తెగించి వైరస్ బాధితుల ప్రాణాలు కాపాడిన సందర్భాలను గుర్తు చేశారు.



షుగర్ పరీక్షలు



బీపీ పరీక్షలు



ఇసిజి పరీక్షలు



బిసి రాయ్ చిత్రపటం వద్ద డిఎంహెచ్ఓ నివాళి



బిసి రాయ్ చిత్రపటం వద్ద చలమయ్య, విమల నివాళి



సభలో మాట్లాడుతున్న ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ



ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెస్ లక్ష్మణరావు, ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసిదాసు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, హాజరైన జనం







డాక్టర్ సివాకుమార్







మందుల పంపిణీ



షుగర్ పరీక్షలు



మందుల పంపిణీ



సభలో వైద్యులు, ప్రజాశక్తి సిబ్బంది, ప్రజలు

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా వినోద్‌కుమార్

ప్రజాశక్తి-చిలకలూరిపేట



చిలకలూరిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గుండ్లతాటి వినోద్‌కుమార్ నియమితు లయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు గవర్న మెంట్ లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ కార్యదర్శి ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారని, పదవీ కాలం మూడేళ్లు ఉంటుందని చెప్పారు. గత ఇరవైమూడేళ్లుగా చిలకలూరిపేట ప్రాంతంలో న్యాయ సేవలందిసున్నా నని, ఎజిపిగా వినోద్‌కుమార్ నియామకంపై పట్టణానికి చెందిన న్యాయవాదులు, ప్రముఖులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

సచివాలయాల కన్వీనర్‌గా అనిల్

ప్రజాశక్తి-పెదకూరపాడు



జగనన్న సచివాలయ సారధుల మండల కన్వీనర్‌గా మండలంలోని హుస్సేన్ నగరం సర్పంచ్ మాగులూరి అనిల్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా శనివారం అనిల్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక లోపాలతో సంక్షేమ పథకాలు అందని వారు జగనన్న సురక్ష, గ్రామ సభలలో పరిష్కరించుకోవాలన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే శంకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆగస్టు 31 వరకు చేపల వేటపై నిషేధం

ప్రజాశక్తి-అమరావతి

నదీ పరివాహక ప్రాంతంలో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల వేట నిషిద్ధమని మత్స్యశాఖ పర్యవేక్షణ అధికారి భాగ్యలత తెలిపారు. జలాశయంలో మత్స్య సంపద అభివృద్ధి కోసం చేపల సంతానోత్పత్తి కాలం గా భావించి ప్రభుత్వం మత్స్యకారులను కృష్ణా నదిలో వేటకు వెళ్లొద్దని మత్స్య శాఖ అధికారి ఎస్. సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.మాధురి ఆధ్వర్యంలో మత్స్య శాఖ పర్యవేక్షరాలు జి.భాగ్యలత, గ్రామ మత్స్యశాఖసహాయకులు పి.శివకుమారి, డి. శ్రీనివాసరావు సమక్షంలో జాలర్లకు వేటకు వెళ్లే వారికి ముందస్తు సమాచారాన్ని తెలియజేశారు. ఎవరైనా కష్ణా నదిలో వేటకు వెళితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయిని తెలిపారు.



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాతాని వెంకటేశ్వర్లు

కృష్ణవేణి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని కేశానుపల్లి జవ హర్ నగర్, ఎస్.ఆర్.కె.టి కాలనీలోని మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీవిద్యార్థులకు రూ 25 వేలు విలువ చేసే నోటు పుస్తకాలను కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి నాతాని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ,నీతి, నిజాయితీగా మెలగాలని తోటి స్నేహితుల పట్ల సోదరభావం, స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,క్రోసూరి వీర రాఘవులను ఘనంగా సత్కరించారు.

పోలవరం నిర్వాసితులకు అండగా నిలుద్దాం

విరాళాలు సేకరించిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - మాచర్ల

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు శాపం కాకుండా అండగా నిలుద్దామని సిఐటియు మాచర్ల జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్ అన్నారు. గత కొన్నిరోజులుగా పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం పోరుయాత్ర జరుగుతోందని, అన్నారు. ఎక్కడ ప్రాజెక్టులు కట్టిన ప్రాజెక్టు నిర్మాణం పైన, అది ఎన్ని ఎకరాలకు నీరు అందిస్తుంది అనే దానిపైనే చర్చ జరుగుతుంది తప్ప ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ప్రభుత్వాలు గుర్తుంచుకోవడం లేదని విమర్శించారు. పోరుయాత్రకు తోచిన సహాయం చేసి వారికి అండగా నిలుద్దామని, దాని కోసం విరాళాల సేకరణ జరుగుతోందని చెప్పారు.ఈ పోరు యాత్రకు అందరూ మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండ్ల మహేష్ వై.సురేష్, వెంకటరత్నం, వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పోలవరం నిర్వాసితుల మహా పాదయాత్రకు సంఘీభావంగా చిలకలూరిపేటలో శనివారం నిధులు సేకరించినట్లు మండల సిఐటియు కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక పండరీపురం సిఐటి యు కార్యాలయం వద్ద నుంచి ఎన్. ఆర్.టి. సెంటర్ మీదుగా చౌత్రా సెం టర్,చలి వేంద్రం బజార్, బంగా రపు కొట్ల బజారు మీదుగా కళామందిర్ సెంటర్ వరకు సంఘీ భావ నిధుల కోసం తిరిగినట్లు చెప్పారు. ఈ నిధికి మొత్తం రూ.3,570 వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎం.విల్సన్, కె. రోశయ్య, పి.రాజు,చిన్న,శ్రీను, నాగే శ్వరరావు,జవహర్ బాబు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న పాదయాత్రకు సంఘీభావంగా పిడుగురాళ్ల పట్నంలోని సిఐటియు ఆధ్వర్యంలో సంఘీభావ నిధిని వసూలు కార్యక్రమం శనివారం నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియ మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. మున్సిపల్ వర్కర్స్ కె . సీతారామయ్య, బి.రామారావు, ఎం.ప్రతాపు, కె. కొండలు, వి. కోటేశ్వరరావు,డి.వెంకటేశ్వర్లు,సిహెచ్ పద్మ ,రతమ్మ తదితరులు పాల్గొన్నారు.

'గుండ్లకమ్మ'పై త్వరలో రెండు బ్రిడ్జిలు

- టెండర్ ప్రక్రియలో బైపాస్ రోడ్డు
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-వినుకొండ

గుండ్లకమ్మ నదిపై రెండు బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు లభించాయని, త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు చెప్పారు. శనివారం స్థానిక వైసిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోకనకొండ-పువ్వాడ, నాగిరెడ్డిపల్లి , అందుగుల,కొత్తపాలెం,గుండ్లకమ్మ నదిపై 150 మీటర్ల బ్రిడ్జిలను నిర్మించ నున్నట్లు తెలిపారు. గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి చీకటీగలపాలెం నుండి బోడిచెంబునువారిపాలెం హైవే రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రక్రియ పూర్తయిందని, త్వరలో టెండర్ ద్వారా భూ సేకరణ చేయనున్నట్లు వివరించారు. అకాల వర్షానికి నష్టపోయిన పంట నష్టాన్ని గుర్తించి అంచనాకు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వర్షానికి దెబ్బతిన్న పంటను అధి కారులు గుర్తిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సబబు కాదన్నారు. వినుకొండ నియోజకవర్గంలో వర్షానికి నష్టపోయిన పంటను అధికారులు గుర్తిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో తాను 40 వేల మెజార్టీతో గెలుస్తానని బ్రహ్మనాయుడు ధీమా వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై యువతకు ప్రోత్సాహం

జిల్లా ఉద్యాన శాఖ అధికారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమ స్థాపన కు ఔత్సాహికులకు తోడ్పాటు ఇవ్వనున్నట్లు ఉద్యాన శాఖ అధికారి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏపీ ఎఫ్ ఎస్) బి జాన్ బెన్నీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అప్పడాలు, వడియాలు, పచ్చళ్ళు, పోడులు, బెల్లం తయారీ, బేకరీలు ,నూనెగానుగులు, పిండిమరలు వంటి పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి 10 శాతం పెడితే చాలని మిగతా 90 శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా ఋణాలు అందిస్తాయని తెలిపారు. 35 శాతం రాయితీ నేరుగా బ్యాంకుకు జమ చేస్తారని వివరించారు. మరిన్ని వివరాలకు ఆయా మండలాలకు నియమిం చిన డిఆర్పిలను సంప్రదించాలన్నారు. నరస రావుపేట, షేక్ సల్మా-6300331016, వినుకొండ, షేక్ రఫీ -9177405 940, గురజాల కె.జోసెఫ్-8688156 321 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



అంగన్వాడీల సెక్టార్ లీడర్ల సమావేశం..

36 గంటల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మాచర్ల

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10,11వ తేదీల్లో నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.మహేష్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిఐటియు కార్యా లయంలో అంగన్వాడీల సెక్టార్ లీడర్ల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం తెలం గాణ కన్నా అదనంగా వేతనాలు ఇవ్వాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, రిటైర్మెంట్ బెని ఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు జరపాలని తదితర హామీలే హామీలను వెంటనే అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోగా, ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లను కుదించడానికి నూతన విద్యా విధానం తీసు కొచ్చిందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అను గుణంగా వేతనాలు పెంచడం లేదని మండిపడ్డారు.ఆందోళనలో మాచర్ల ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మాచర్ల ప్రాజెక్టు కార్యదర్శి ఉషా, సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.



బదిలీ పై వెళుతున్న పోస్టల్ ఉద్యోగులను సన్మానిస్తున్న చిత్రం


అంకిత భావంతో పనిచేస్తే మన్ననలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తే ప్రజలు మన్నలు పొందుతారని సత్తెనపల్లి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె.ఏడుకొండలు అన్నారు. సత్తెనపల్లి ప్రధాన తపాల కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న పోస్ట్ మాస్టర్ రామకృష్ణ కుమార్ , పోస్టల్ ఉద్యోగులు జె. అరుణకుమార్ , టి.చౌడయ్యలను పోస్టల్ ఉద్యోగులు ఏజెంట్లు ఘనంగా సన్మానించారు. సత్తెనపల్లి హెడ్ పోస్టాఫీసులో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

గ్రామ పంచాయతీకి బీరువా బహూకరణ

ప్రజాశక్తి-అచ్చంపేట



స్నేహ హస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేట మండల పరిధిలోని చెరుకుంపాలెం గ్రామ పంచాయితీ కి రూ.8,000 వేల విలువ చేసే బీరువాను శనివారం అందజేశారు. మండల అభివృద్ధి అధికారి పి.శివ సుబ్రమణ్యం చేతుల మీదుగా గ్రామ పంచాయితి సెక్రటరీ శివయ్యకు తాళాలు అందజేశారు. జెడ్‌పిటిసి టి.ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసి ఎస్.సీతమ్మ, సర్పంచ్ సిహెచ్ అనురాధ, స్నేహహస్తాలు ప్రతినిధి టి. శోరెడ్డి తాయి, కరిముల్లా,బాబు పాల్గొన్నారు.

పారామెడికల్ కళాశాలకు అనుమతి

ప్రజాశక్తి- పెదకూరపాడు



పెదకూరపాడులో పారా మెడి కల్ కళాశాలకు అను మతి వచ్చినట్లు ఆ కళాశాల డైరెక్టర్ ప్రభావతి తెలి పారు. వేద పారా మెడికల్ కాలేజీ పేరుతో నిర్వ హించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శని వారం విలేకరులతో మాట్లా డుతూ వైద్యరంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో అధికంగా ఉన్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్ అర్హతతో అనస్తీసియా లాబ్ టెక్నీషియన్, ఆప్తమాలజీ హెల్త్ అసి స్టెంట్స్ పురుషులు, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ కోర్సు లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసి నట్లు చెప్పారు. ప్రతి కోర్సులో 30 సీట్లు ఉన్నాయన్నారు.

డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ



తెనాలిలో ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో డెంగీ నివారణ మాసోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షేక్ బిబి జాన్ డెంగ్యూ నివారణ మాసోత్సవ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ఫ్ల కార్డ్స్ ప్రదర్శించి, కరపత్రాలు పంచారు. డాక్టర్ షేక్ బిబి జాన్ మాట్లాడుతూ ఒకరి నుంచి ఒకరికి ఆడ ఏడీస్ దోమ కాటు ద్వారా డెంగీ వ్యాప్తి చెందుతుందని ప్రజలు దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలని, దోమతెరలు వాడాలని చెప్పారు. డెంగ్యూ వ్యాధికి ప్రాథమిక దశలోనే చికిత్స అందింస్తే సులభంగా నయమౌతుందన్నారు. పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్. ఉమాకాంత్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు మాసోత్సవాలను జూలై ఒకటి నుంచి 31వ తేదీ వరకూ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే, సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో గాని, ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించడం ద్వారా ఉచితంగా రక్త పరీక్షలు, ఉచిత వైద్య సహాయం కూడా పొందవచ్చునని తెలిపారు. పట్టణ ఫైలేరియా యూనిట్ సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నియంత్రణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎన్ రమణి ,సునీత, ఏ శిరీష, పి. ధనలక్ష్మి, పి రాము, ఎన్ పద్మశ్రీ ,

మలేరియా పర్యవేక్షకులు బి. మల్లేశ్వరరావు, డి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మున్నంగిలో అవగాహన మాసోత్సవ ర్యాలీ మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తెనాలి ఇన్‌చార్జి మలేరియా అధికారి వి.పున్నారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి ఎ.బాలచంద్రమౌళి, స్వరూపరాణి పాల్గొన్నారు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే డెంగీ వ్యాధి నివారణ మాసోత్సవాలు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డాక్టర్ పి స్నేహరాజ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాలను నీరు నిలవ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని దోమల పెరగకుండా ప్రజలు చూసుకోవాలని కోరారు. పాడైపోయిన కొబ్బరి చిప్పలు, టైర్లు ఇళ్ల మధ్య లేకుండా చూసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగు జ్వరం వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అభినయ్, సూర్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, సూపర్వైజర్లు ఎం సాగర్, టీ సైదులు, వాసు, మూర్తి పాల్గొన్నారు.


మంగళగిరిలో మాట్లాడుతున్న వైద్యులు

మహా పాదయాత్రకు మద్దతు ఇవ్వండి

ప్రజాశక్తి - మంగళగిరి



మంగళగిరిలో నిధి వసూలు చేస్తున్న సిపిఎం నాయకులు

జూన్20 నుండి జూలై 4వ తేది వరకు పోలవరం నుండి విజయవాడ ధర్నా చౌక్ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుకేక అనే పేరుతో మహా పాదయాత్ర జరుగుతోన్న సందర్భంగా సిపిఎం నాయకులు పాదయాత్రకు మరియు నిర్వాసితులకు సంఘీభావం తెలపాలని కోరుతూ మంగళగిరిలో మెయిన్ బజార్‌లో శనివారం జోలె పట్టి నిధి వసూళ్ల చేశారు. ప్రజలు తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ రూ.9500 విరాళాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.చెంగయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 9సంవత్సరాలుగా పోలవరం పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రజలకు హామీలు ఇస్తూ నత్తనడకన పనులు చేస్తున్నారన్నారు. ఇంకా ఎన్ని ఏళ్ళు పడుతుందో చెప్పలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. పైగా పోలవరంపై ఒకరిపైన ఒకరు విమర్శించు కుంటూ రాజకీయం చేస్తున్నారే తప్పా ప్రాజెక్ట్ పూర్తి చేయడం లేదని విమర్శించారు. ప్రాజెక్ట్ క్రిందనున్న 7మండలాలోని నిర్వసితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్ , సీనియర్ నాయకులు జెవి రాఘవులు,పి బాలకృష్ణ, నాయకులు వివి జవహర్ లాల్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు : పోలవరం ముంపు బాధితుల కోసం సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్వర్యంలో రాజధాని గ్రామం తుళ్లూరులో నాయకులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతు భిక్షాటన లో రూ 3,150లు విరాళాలు సేకరించడం జరిగిందని, వాటిని పోలవరం ముంపు గ్రామాల ప్రజలకు అంద జేఆస్తమన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సిఐటియు నాయకులు పే రం బాబురావు,నరేంద్ర, శ్రీనివాస్ ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


తుళ్లూరులో

ఆయిల్ కంపెనీ యాజమాన్యంతో చర్చలు విఫలం

కంపెనీ ముందు ఆగని కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి - మేడికొండూరు :మండలంలోని పేరేచర్ల నికోఆగ్రో ఆయిల్ కంపెనీలో కొన్ని దశాబ్దాల కాలం నుండి పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా కంపెనీ యాజమాన్యం కార్మికులను తత్సారం చేస్తుంది . కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో కంపెనీ ముందు కార్మికులు గత 12 రోజులుగా నిరసనలు తెలుపుతున్నారు. అయితే శనివారము కంపెనీ యాజమాన్యం తమతో చర్చలు జరిపేందుకు ఆఫీసుబేరర్లు మాత్రమే చర్చలకు రావాలని ఆహ్వానం పంపింది. అయితే కార్మికుల డిమాండ్‌లకు కంపెనీ యాజమాన్యం ఒప్పుకోకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. సోమవారం మరో మారు కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరపనున్నట్లు మండల సిఐటియు నాయకులు షేక్ భాషా తెలిపారు. చర్చల్లో పాల్గొన్నవారు జిల్లా సిఐటియు కార్యదర్శి బి లక్ష్మణరావు, కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు బి సుధాకర్ రెడి , యూనియన్ కార్యదర్శి అమ్మ వెంకటేష్ , కోశాధికారి వి సాంబశివరావు, సహాయ కార్యదర్శి రహంతుల్లా పాల్గొన్నారు.

తాడ్వాయి కుట్ర కేసును ఎత్తివేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

పిఒడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్యతో పాటు 146 మందిపై పెట్టిన తాడ్వాయి కుట్ర కేసును ఎత్తివేయాలని పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.విష్ణు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అరండల్‌పేటలోని మాదాల నారాయణస్వామి భవనంలో నిర్వహించిన సమావేశంలో విష్ణు మాట్లాడుతూ తెలంగాణ, ములుగు జిల్లా, తాడ్వాయి పోలీసులు 2022 ఆగష్టు 19న ప్రజాపక్ష మేధావి ప్రొఫెసర్ హరగోపాల్, వి.సంధ్యతో పాటు 152 మందిపై ఉపా కేసును నమోదు చేసి, నేడు వెలుగులోకి తెచ్చారని తెలిపారు. రెండేళ్ల క్రితం మరణించిన ముంబాయి న్యాయమూర్తి సురేష్, కరోనా కాలంలో మరణించిన అమరుల బంధు మిత్రుల సంఘం కమిటీ నరసయ్య పేర్లను ఎఫ్ఐఆర్‌లో పెట్టడం పోలీసులు సృష్టించిన తప్పుడు కేసుకు తార్కాణమన్నారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు 6గురిపై ఈ కేసు తీసివేసి, సంధ్యతోపాటు 146 మందిపై యధావిధిగా ఉంచారన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలు అమలు చేస్తుందని, దేశ వ్యాప్తంగా మేధావులపై, రచయితలపై, ప్రగతిశీల శక్తులపై ఉపా, దేశద్రోహం వంటి కేసులు పెట్టి వేలాది మందిని నిర్భందించిందని విమర్శించారు. మోదీ అడుగులకు మడుగులొత్తుతూ కెసిఆర్, జగన్ ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలపై నిర్భంధాన్ని ప్రయోగిస్తున్నాయన్నారు. సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు టి. నాగేశ్వరరావు, ఎస్.వి.కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీమా పరిహారాన్ని రైతులు పొందాలి

ప్రజాశక్తి- మేడికొండూరు

వాతావరణ పరిస్థితులకు దెబ్బతిన్న పంటలకు, సంబంధించి ప్రభుత్వం అందించే ఉచిత పంటల బీమా పరిహారాన్ని రైతులు తప్పక పొందాలని మేడికొండూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం నాగరాజు అన్నారు. మండల కేంద్రమైన మేడికొండూరు రైతు భరోసా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైయస్సార్ క్రాప్ ఇన్సూరెన్స్ ఖరీఫ్ 2022 - 23 కింద పత్తి పైరుకి వాతావరణ ఆధారిత బీమా కింద మేడికొండూరు మండలంలో 7612 మంది రైతుల సాగు చేసిన పొలం 7790 ఎకరాల విస్తీర్ణంకి గాను రూ.1.12 కోట్లు ప్రభుత్వం నుండి బీమా పరిహారం నిధులు వచ్చాయని తెలిపారు.దీనికి సంబంధించిన లబ్ధిదారుల జాబితా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలలో నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు. పంట నష్ట బీమా పరిహారానికి సంబంధించి రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్‌బికేలో ఉన్న గ్రామ సహాయులుకులకి తెలియపరచి సరి చేసుకోవలెనని తెలిపారు.

టిడిపి ఆధ్వర్యంలో తోపుడుబండి అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి :మంగళగిరి పట్టణం 23 వ వార్డుకి చెందిన కలపాల ఆదం అద్దెబండి మీద ఆకుకూరల వ్యాపారం చేసుకుంటున్నాడు. సొంతంగా బండి అందజేయాలని నారాలోకేష్‌కు విన్నవించుకున్నాడు. టిడిపి నాయకులు లోకేష్ ఆదేశాలమేరకు టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,నాయకులు నూతక్కి మోహన్ రావు, షేక్ సుభాని తదితరులు ఆదాంకు శనివారం తోపుడు బండి అందజేశారు.

కనకారావుకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని ఆయన కార్యాలయంలో శనివారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, బాపట్ల ఎంపి నందిగాం సురేష్, వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, లీడ్ క్యాప్ చైర్మన్ కె.రాజశేఖర్, దివ్యాంగుల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వి.మధుసూదనరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వేణుగోపాలసోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజు, మేకా వెంకటరామిరెడ్డి, ఎం.ప్రకాష్ తదితరులు పాల్గొని శుభాంకాంక్షలు తెలిపారు.

బారులు తీరిన జనం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఐసిఐసిఐ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం తాడేపల్లి నెహ్రు బొమ్మ సెంటర్‌లో జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఓపెన్ చేసే కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లిలోని వివిధ పేటల నుంచి పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల రాజధానిలో ప్లాట్లు వచ్చిన వారికి జీరో అకౌంట్ బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయాలని సచివాలయ సిబ్బంది ఇటీవల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్లాట్లకు సంబంధించి ప్రభుత్వం వేసే నగదు లబ్దిదారుల ఖాతాల్లో జమవుతుందని, అందుకోసమే జీరో అకౌంట్ ఖాతాలు తెరుస్తున్నట్లు లబ్దిదారులు చెబుతున్నారు.


సదస్సులో డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ హేమంత్‌కుమార్ తదితరులు

ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల్లో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-తెనాలి:

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసి కళాశాల్లో శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఆజాదికా అమృత్ హహెూత్సవ్, పిఎం జన ఔషధి పరియోజన పథకంలో భాగంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షతన 'యాక్సిసిబిలిటి, ఎవైలబిలిటి అండ్ ఎఫర్డబిలిటీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్స్' అంశంపై నిర్వహించిన సదస్సులో పిఎంబిఐ ఎపి స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అల్లు హరికృష్ణ , స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. హేమంత్ కుమార్ ప్రసంగించారు.

అదే వేదికపై జాతీయ వైద్యుల దినోత్సవం

కళావాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షతన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఏపిటిఐ అండ్ ఐపిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల దినత్సోవంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పవని ప్రియాంక ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ దేవుడు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మ నిస్తారని, అందుకే వైద్యనారాయణో హరి అన్న సూక్తి వచ్చిందన్నారు. ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలన్న విషయాలను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల తరపున డాక్టర్ పవని ప్రియాంకను సత్కరించారు. కార్యక్రమంలో ఐపిఎ ఎస్ఎఫ్ మెంటార్ ప్రొఫెసర్ వై.ఫణికృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ కె.కల్యాణ్‌చక్రవర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హామీల అమలు కోసం ఐక్యపోరాటం

ప్రజాశక్తి-తాడేపల్లి

కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు జరిపేందుకు ఐక్యంగా పోరాడాలని జెఎసి జిల్లా చైర్మన్ బి.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కృష్ణనగర్ సిఐటియు కార్యాలయంలో కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారికి మాత్రమే రెగ్యులర్ చేస్తామని ఎన్నికలకు ముందు వైసిపి చెప్పలేదన్నారు. అందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి దానికి భిన్నంగా ప్రభుత్వం ప్రకటన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ ప్రకటన వల్ల 3 లక్షల మంది కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను మోసగించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే దాకా ఆందోళనలకు సిద్ధం కావాలన్నారు.

చేనేతను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని పాత మంగళగిరి పద్మశాలి కళ్యాణ మండపంలో రామనాథం పూర్ణచంద్రరావు, అధ్యక్షతన శనివారం జరిగింది. ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వై. కోటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే చేనేత డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కూడా అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందించడం జరిగిందన్నారు. చేనేత మంత్రికి చేనేతల డిమాండ్లు ఏవైతే ఉన్నావో వాటిని ఆమోదించవలసినగా కోరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా చేనేతలను సమీకరించి చీరాల పట్టణంలో సెప్టెంబర్ నెలలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, కట్ట శివ దుర్గారావు పాల్గొన్నారు.

గుంటూరు జిన్నాటవర్ సెంటర్‌లో

సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం



షోరూం ప్రారంభానికి హాజరైన సినీతార మృణాల్ ఠాకూర్

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు జిన్నా టవర్ సెంటర్‌లో శనివారం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 31వ షోరూంను ప్రారంభమైంది. గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ షోరూంను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, నగర డిప్యూటీ మేయర్ షేక్.సజీలా, 12వ వార్డు కార్పొరేటర్ షేక్.ఖాజా మొహిద్దీన్, వైసిపి నాయకురాలు నూరి ఫాతిమా పాల్గొన్నారు. ప్రముఖ సినీతార, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. గుంటూరులో సరికొత్తగా ఆరంభించిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో అన్ని వయసుల వారినీ అలరించే అద్భుతమైన కలెక్షన్లు ఉన్నాయని మృణాల్ ఠాకూర్ అన్నారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్ సురేష్ సీర్ణ విలేకరులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక బ్రాండ్‌గా ముద్ర వేసుకున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ముఖ్యమైన కేంద్రాలతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకూ విస్తరించబోతుందని అన్నారు. కార్యక్రమంలో మరో డైరెక్టర్ అభినయ్, రాకేశ్, కేశవ్ షోరూం ప్రత్యేకతలను వివరించారు.

భాష్యంలో ఘనంగా డాక్టర్స్ డే



మాట్లాడుతున్న డాక్టర్ ప్రభావతి

ప్రజాశక్తి-గుంటూరు

వ్యక్తి ప్రాణాలను కాపాడే గొప్ప బాధ్యత వైద్యవృత్తికే ఉందని, ఆ నిబద్ధతను, సవాస్ఫూర్తిని ప్రతి ఒక్క వైద్య విద్యార్థి అలవర్చుకున్నప్పుడే ఉత్తమ మైన వైద్యులుగా రాణించ గలుగుతారని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. శనివారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జయంతి సందర్భంగా జరిగిన డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు అనుగుణంగా తమను తాము మలచుకోవాలని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయాన్ని సాధించగలుగుతారని అన్నారు. ముఖ్య అతిథి జిజిహెచ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ సరైన నడవడిక, క్రమశిక్షణ మిమ్మల్ని సరైన మార్గంలో పెడతాయని అన్నారు. జిజిహెచ్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగం హెచ్‌ఒడి ప్రొఫెసర్ ఎ.కవిత మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. చదువుతోపాటు, ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. కార్డియో తొరాసిక్ ట్రాన్స్‌ప్లాంట్ అనస్థియోలజిస్ట్, సహృదయ ఫౌండేషన్, డాక్టర్ గోఖలే టీం సభ్యులు డాక్టర్ కె.సుధాకర్, భాష్యం ముఖ్య సలహాదారు మైఖేల్‌రాజ్ ప్రసంగించారు. తొలుత బిసి రాయ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, భాష్యం పూర్వ విద్యార్థి డాక్టర్ నందిని తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వైద్యులకు ఘనసన్మానం



ప్రజాశక్తి - తెనాలి : మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ (మాఎపి) ఆధ్వర్యంలో శనివారం డాక్టర్స్ డే నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు దిలీప్ రాజా ఆధ్వర్యం లో స్థానిక సుల్తానాబాద్ లోని రత్న ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో నిర్వహించిన వేడుకలలో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, కొట్నీస్ ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ బీమవరపు సాంబిరెడ్డి, గీత నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, మైత్రి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్, డాక్టర్ టి మస్తానమ్మ,, డాక్టర్ చందు సాంబశివుడు, డాక్టర్ డి జీవనలతను సత్కరించారు.



ప్రజాశక్తి-తాడేపల్లి:తాడేపల్లి యానాదుల కాలనీలో శనివారం దీపక్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె.కనకారావు పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పి.సురేష్‌కుమార్, వైద్యులు హాసిని, సత్యహర్షిత, వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.కిరణ్‌రాజ్, ఎం.ప్రకాష్ పాల్గొన్నారు.

తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని అమరావతి స్కూల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 200 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు నయానా, హర్ష, భారతి, స్కూలు కరస్పాండెంట్ కానూరి స్రవంతి, ప్రిన్సిపల్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మండలంలోని కాజా యూపీహెచ్సి వైద్యులు డాక్టర్ హేమంత్‌ను డాక్టర్స్ డే సందర్భంగా మంగళగిరి ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ బి సి రాయ్ జన్మదిన సందర్భంగా జరుగుతున్న డాక్టర్స్ డే కార్యక్రమాన్ని కాజా - చినకాకాని యుపిహెచ్ సి వైద్యశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయిప్రసాద్, ఎ. జయరాజు, జాయింట్ సెక్రటరీ ఎం.నాగేశ్వర రావు, సూపర్వైజర్ లాజర్ పాల్గొన్నారు.



వైసిపిలో తీవ్రమవుతున్న విభేదాలు

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన వైసిపి ప్రజా ప్రతినిదుల మధ్య విభేదాలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. గత కొంతకాలంగా గుమ్మనంగా ఉన్న నాయకులు ఒకరిని మరొకరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ రచ్చకెక్కుతున్నారు. గుంటూరు మిర్చి యార్డు పాలక వర్గానికి డైరక్టర్లుగా పేర్లు ఇవ్వాలని స్వయంగా మంత్రి అంబటి రాంబాబు కోరినా దాదాపు నెల రోజులుగా గుంటూరు నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులు పెండింగ్‌లో ఉంచారు. యార్డు చైర్మన్‌గా మాజీ కార్పొరేటర్ నిమ్మకాయల రాజనారాయణను మంత్రి అంబటి సిఎంకు ప్రతిపాదించారు. రాజనారాయణ పేరును సిఎం ఆమోదించినా గుంటూరుకు చెందిన నాయకులు అంగీకరించడంలేదు. గుంటూరు కార్పొరేషన్ వేదికగా మేయర్‌కు గుంటూరు తూర్పు నియోజకవర్గం నాయకుల మధ్య విబేధాలు బహిర్గతం అయ్యాయి.మేయర్‌ను లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే ముస్తాఫా ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిప్పులు చెరిగారు. తన నియోజకవర్గంలో కేవలం రూ.లక్ష కల్వర్టుకు కేటాయించమన్నా ఇవ్వలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై మేయర్ మౌనం దాల్చినా రెండు రోజుల తరువాత అధికారులు వివరణ ఇచ్చారు. ముస్తాఫా ఆరోపణలను త్రోసి పుచ్చారు. గాంధీ పార్కు పనుల్లో ముస్తాఫాకు తెలియకుండా చేశారని డిప్యూటీమేయర్ డైమండ్‌బాబు విరుచుకు పడ్డారు. ముస్తాఫా తన అనుమతి లేనిదే పార్కు ప్రారంభించ రాదని హుకుం జారీ చేయడంతో ప్రస్తుతం పనులు పూర్తయినా ప్రారంభోత్స వంపై ప్రతిష్టంభన ఏర్పడింది. గుంటూరు కన్యకా పరమేశ్వరి ఆలయం పాలకవర్గం నియామకంలో ఎమ్మెల్యే లు ముస్తఫా, మద్దాల గిరి మధ్య విభేదాలు మరోసారి బయట పడ్డాయి. ఎంతో కాలంగా వైశ్య సామాజిక వర్గం అధీనంలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువెళ్లి నూతన కమిటీ నియమించడంపై ఆర్యవైశ్యులు తీవ్రంగా మండి పడుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మద్దాలి గిరికి సంబంధం లేదని, తన నియోజక వర్గం కనుక తన ఇష్టం అన్నట్టు ముస్తాఫా వ్యవహరించారు. దీంతో ముస్తాఫాపై ఆర్యవైశ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయం ఎదుట వారు ఆందోళన చేశారు. ముస్తఫా ఏకపక్షంగా కమిటీ నియమించారని వారు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. మంగళగిరి,తాడేపల్లి నగర అధ్యక్షులు వేమారెడ్డికి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి మధ్య విబేధాలు కొనసాగుతున్నాయి. నగర అధ్యక్షులుగా వేమారెడ్డి నియామకం ఆళ్లకు మింగుడుప డటం లేదు. నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులకు మంత్రులు విడదల రజనీ, అంబటి రాంబాబుతోపాటు వినుకొండ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడుతో పొసగడం లేదు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు ఎంపిని అనుసరిస్తున్నారు. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నాయకులతో తీవ్ర విబేధాలు ఉన్న పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు పనితీరు మెరుగు పర్చుకోవాలని అధిష్టానం సూచించింది. పార్టీలో అన్ని తరగతుల వారిని కలుపుకొని వెళ్లాలని అధిష్టానం ఆదేశించింది.

(ఎవిడి శర్మ)



గుంటూరులో నివాళి



యడ్లపాడులో నివాళి

సిపిఎం నేత కొరటాలకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు : కొరటాల సత్యనారాయణ ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు.శనివారం బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో కొరటాల సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ రేపల్లె ఎమ్మెల్యేగా అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. చల్లపల్లి జమిందారీ భూములపై పోరాటం చేసి వేలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేసేందుకు కృషి చేశారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో లంక భూములు పేదలకు చెందేటట్లు పోరాడారన్నారు. చేనేత కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని, జిల్లాలో సిపియం అభివద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిపియం నాయకులు ఖాసిం షహీద్, రూపస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు :ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ వంటి ఆదర్శ నాయకుల నుండి ఈ తరం యువకులు స్ఫూర్తిని పొందాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తెలిపారు. శనివారం యడ్లపాడు పోపూరి విజ్ఞాన కేంద్రంలో వ్యకాస రాష్ట్ర శిక్షణా తరగతుల్లో సిపిఎం నేత కొరటాల సత్యన్నారాయణ వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసినివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివ నాగరాణి, నాయకులు ఈమని అప్పారావు, కారుచోల రోశయ్య, ఎ లక్ష్మేశ్వరరెడ్డి, నూతనపాటి కాళిదాసు తదితరులు కొరటాల చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎంఈఓ-1 పోస్టులు కంబైన్డ్ సీనియార్టీ ఆధారంగా ఇవ్వాలి



ఆర్‌జెడికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ఎంఈఓ 1 పోస్టులకు ప్రమోషన్లు కంబైన్డ్ సీనియార్టీ ప్రకారం ఇవ్వాలని ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. శనివారం పాఠశాల విద్య గుంటూరు ఆర్‌జెడి వి.ఎస్.సుబ్బారావుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆర్‌జెడి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ మాట్లాడుతూ 2017లో ప్రభుత్వం ఇచ్చిన 73 జీవో ప్రకారము కంబైన్ సర్వీసులు ప్రకారమే ఎంఈఓ ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ ప్రస్తుతం విడుదల చేసిన షెడ్యూలు జిఒ 154 ప్రకారం ఇస్తున్నట్లు తెలియజేశారన్నారు. జిఒ 154 ప్రకారం ఎంఈఓ-1 పోస్టులు 13 మాత్రమే ప్రభుత్వ హెచ్‌ఎంలతో భర్తీ చేయాల్సి ఉందని, కానీ 355 పోస్టులను వారితోనే భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్పటం సరి కాదన్నారు. తక్షణమే 13 పోస్టులు మినహాయించి, మిగిలిన వాటిని ప్రభుత్వ, జెడ్పీ హెచ్‌ఎంల కంబైన్డ్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. లేదంటే కౌన్సెలింగ్ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయపరంగా కంబైన్డ్ సర్వీస్ రూల్స్ సాధించుకోవటానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు హెచ్. తిమ్మన్న, జిల్లా ఫ్యాక్టో నాయకులు మాట్లాడుతూ నేడు జిల్లాలో జరిగే ఎంఈఓ-1 పోస్టుల ప్రమోషన్ల ప్రక్రియను నిలుపుదల చేయాలని ఆర్జెడీకి తెలియజేశామని, ఈ ప్రక్రియను ఆపకుంటే కార్యాలయం ఎదుట భైటాయింపు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 99 శాతం ఉన్న జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల పక్షాన నిలబడి కంబైన్ సర్వీసు రూల్స్ రావటానికి కృషి చేయాలని, కంబైన్డ్ సర్వీస్ ఆధారంగానే ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎం. కళాధర్, పల్నాడు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సంపత్, ఫ్యాప్టో నాయకులు పెదబాబు, బసవలింగరావు, వేళంగిణి రాజు, సీనియర్ నాయకులు జోసెఫ్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.10లతో నగరంలో ఆర్టీసి ప్రయాణం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో చుట్టుగుంట, అమరావతి రోడ్డు నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకూ అన్ని రిక్వెస్ట్ స్టాప్‌లలో రూ.10లకే ప్రయాణంచే అవకాశం కల్పిస్తున్న ట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.రవి కాంత్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. అమరావతి రోడ్డులోని మెడికల్ కాలేజి హాస్టల్ నుండి హిందూ ఫార్మసీ కాలేజి, శివాలయం, ఆలా హాస్పిటల్, రామా బిల్డింగ్స్, లాడ్జి సెంటర్, తాలూకా, శంకర్ విలాస్, జిజిహెచ్, మార్కెట్ పాయింట్, ఓల్డ్ బస్టాండ్, బిఆర్ స్టేడియం వంటి రిక్వెస్ట్ స్టాప్‌ల నుండి బస్టాండ్ వరకూ పల్లె వెలుగు బస్సుల్లో రూ.10ల టిక్కెట్‌తో ప్రయాణం చేయొచ్చన్నారు. అదే విధంగా చిలకలూరిపేట, పేరేచర్ల వైపు నుంచి వచ్చే పల్లె వెలుగు బస్సుల్లో చుట్టుగుంట సెంటర్ నుండి బస్టాండ్ వరకూ ఉన్న మెడికల్ క్లబ్, దర్గా, ఎత్తు రోడ్డు, మార్కెట్, ఓల్డ్ బస్టాండ్, బి.ఆర్.స్టేడియం వంటి రిక్వెస్ట్ స్టాప్‌ల నుండి రూ.10లకు ప్రయాణం చేయొచ్చన్నారు. నగరంలోని ప్రయాణిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.